విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
ఆదివారం 9, జూన్, 2024

ముగిసిన హాకీ సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర - యలమంచిలి: జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాంప్ శనివారంతో ముగిసింది. జిల్లా నలుమూలల జరిగిన ఈ హాకీ క్యాంప్‌కు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరయ్యారని జిల్లా అధ్యక్షులు ఆడారి వీరు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర హాకీ ట్రెజరర్ థామస్ పీటర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి రాజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా హాకీ అభివృద్ధికి మేము కట్టుబడి వున్నామని హాకీని ఈ విధంగా అభివృద్ధి చేయటం రాష్ట్రానికి, జిల్లాకి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.నరేశ్, ట్రెజర్ నరసింగరావు, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, ఏబిఎల్ రాజు, జిల్లా సహాయ కార్యదర్శి వేగి కృష్ణ వేణి, యమున, సుభాషిణి, కె.విశ్వనాథ్, జిల్లా కోచ్ రమేష్, నాగమణి పాల్గొన్నారు.

వైసీపీ భూకబ్జాలు, ఆక్రమణలకు చెక్ పడేనా...!

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు
- తక్షణమే పాత చెరువులో భూ కబ్జాలు తొలగించాలి
- మొద్దు నిద్ర నటిస్తున్న ప్రభుత్వ అధికారులు
- కబ్జా స్థలాల్లో వ్యాపారాలు నడుపుతున్న చోడవరం వై.సి.పి. ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు ప్రభుత్వ, పంచాయతీ స్థలాలు కబ్జా, వాటిల్లో అక్రమ నిర్మాణాలు దర్జాగా చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు నటిస్తున్నారని పలు ప్రజా, మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. చోడవరం మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్, స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ ప్రధాన అనుచరుడు పుల్లేటి వెంకటరావు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా మెయిన్ రోడ్‌లో పంచాయతీ స్థలాన్ని దర్జాగా కబ్జా చేసి వ్యాపారాలు నడుపుతున్నారు. అలాగే ఇదే ఆవరణలో గ్రామ సర్పంచ్ అండతో చోడవరం జన్మభూమి షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా (చోడవరం ప్రాథమిక సహకార బ్యాంకు వద్ద) డ్రైనేజీ కాలువను కప్పి, మీ సేవ నోటరీ, స్టాంప్ పేపర్ల అమ్మకాలు చేసే మరో వెంకటరావు పంచాయతీ స్థలం కబ్జా చేసి, భారీ డ్రైనేజీ కప్పి, దానిపై దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడు. అక్ర మార్కులు, పంచాయతీ/రెవెన్యూ అధికారుల మామూళ్ల అవగాహనతో చోడవరం మేజర్ పంచాయతీలో దురాక్రమణలు పెచ్చు మీరు తున్నాయి. చోడవరం మేజర్ పంచాయతీ, బి.ఎన్.రోడ్డులో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న రెవెన్యూ సర్వే నెంబరు 82లో సుమారు 39 ఎకరాల 65 సెంట్లలో వున్న పాత చెరువును వై.సి.పి, తాజా అధికార టీడీపీ ఎమ్మెల్యే, రాజకీయ నాయకుల అండదండలతో ఆర్టీసీ నుండి లీజు పేరుతో భూ కబ్జాలకు పాల్పడుతున్నారని సి.పి.ఐ., రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఈ ఏడాది జనవరి నెలలో స్పందన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై రెడ్డిపల్లి మాట్లాడుతూ అక్రమంగా, దౌర్జన్యంగా చోడవరం పాత చెరువును గ్రావెల్‌తో కప్పుతున్నారని దీనిపై రెవెన్యూ, పంచాయతీ, ఎండోమెంట్, ఇరిగేషన్ అధికారులకు రాతపూర్వకంగా తెలియజేసినా దురాక్రమణదారులపై చర్యలు చేపట్ట లేదని ఆరోపిస్తున్నారు. పాత చెరువు దురాక్రమణలపై జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టామని, అతి పెద్ద చెరువును అక్రమంగా కప్పేస్తున్నారని తక్షణమే దురాక్రమణదారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక పాత చెరువును, ఆయకట్టు రైతాంగాన్ని కాపాడాలని కోరారు. గతంలో ఎండోమెంట్ నుండి ఆర్టీసీకి మూడెకరాల 71 సెంట్లు గిఫ్ట్‌గా ఇచ్చారని, ఆర్టీసీ వాళ్ళు వాడకుండా వున్న మిగిలిన స్థలాన్ని ఎండోమెంట్ వారికి తిరిగి అప్పజెప్పాలన్నారు. పాత చెరువు క్రింద సుమారు 1600 ఎకరాల ఆయకట్టులో, రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తాన్నారన్నారు. సాగునీరు లేక వ్యవసాయం పూర్తిగా నష్టాలు బాట పడుతుండగా, చెరువులు కబ్జా చేసి రైతులకు నీరు లేక ఇబ్బంది కలిగించడం అన్యాయమన్నారు. కొన్ని వందల మత్స్యకార కుటుంబాలు ఇక్కడి మత్స్య సంపదతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. చోడవరలో అతి పెద్ద చెరువును మూసివేస్తే చోడవరంలో సుమారు 60,000లకు పైగా జనాభా వాడిన మురికి నీరు, వర్షం నీరు చెరువులోకి రాకుండా ప్రధాన కాలవలను మూసివేస్తున్నారని తెలియజేశారు. దీనివలన పట్టణ డ్రైనేజీలు దెబ్బతిని ఊరు మునిగిపోయే అవకాశం ఉందన్నారు. పాత చెరువు దురాక్రమణ వలన ప్రాణ, ఆస్తి నష్టం ఎక్కువ అని కలెక్టర్‌కు వివరించామన్నారు. పాత చెరువు దురాక్రమణలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. పాత చెరువులో వేసిన గ్రావెల్ మట్టిని వెంటనే తొలగించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సాగు, తాగునీటి చెరువులు కాపాడాలని కోరారు. వీటిపై తక్షణమే పంచాయతీ, రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారించి భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలకు పాల్పడే అక్రమార్కులకు చెక్ పెట్టాల్సినదిగా డిమాండ్ చేస్తున్నారు.

రామోజీరావు మృతి తీరని లోటు

విశాలాంధ్ర - నక్కపల్లి: ఈనాడు దినపత్రిక సంపాదకుడు, పారిశ్రామికవేత్త సినీ నిర్మాత రామోజీరావుకి టీడీపీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈనాడు దినపత్రిక సంపాదకుడుగా గత కొన్ని సంవత్స రాలుగా అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా ఈనాడు పత్రిక నడిపారని ఆయన అన్నారు. ఎంతోమంది పాత్రికేయులకు ఉపాధి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవరం గ్రామాన్ని సందర్శించిన సుందరపు సతీష్ కుమార్

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలో గల ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నయ్య సుందరపు సతీష్ కుమార్ ప్రజల వద్దకు వెళ్ళి ఎన్నికల్లో ఘనమైన మెజార్టీ ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎలక్షన్ ప్రచారంలో సతీష్ ఎర్రవరం గ్రామంలో తిరిగినప్పుడు ఒక మహిళను ఓటు అడిగి మాకు గెలిపించండి అమ్మా! మీ గ్రామాన్ని మంచి అభివృద్ధి చేస్తాం అన్నప్పుడు ఆ మహిళ మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకులు ఇలాగే చెబుతున్నారని, గెలిచిన తర్వాత కనబడరు అనడంతో విజయ్ కుమార్ అఖండ మెజారిటీతో గెలిపించండి మీ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలు పొందిన తర్వాత ఎర్రవరంలోని ఆ మహిళ వద్దకు వెళ్లి ధన్యవాదాలు తెలిపారు.

ప్రగడని కలిసిన సుందరపు

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుని అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇరువురు రాష్ట్రంలో ఉమ్మడి పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బకాయిపడ్డ జీతాలు చెల్లించాలి: ఏఐటీయూసీ నేత కోన

విశాలాంధ్ర - కశింకోట: జిల్లాలో వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయి పడ్డ జీతాలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ, స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. అనకాపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కన్న తల్లి చేయని సేవ గ్రామంలో చేస్తూ తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వారి ప్రాణాలు కాపాడుతున్న పారిశుధ్య కార్మికులకు సార్వత్రిక ఎన్నికలు పేరుచెప్పి 2 నుంచి 6నెలలు వరుకు జీతాలు చెల్లించకుంటే వారి ఏమీ తిని బత్రకు తారు అని అధికారులను ప్రశ్నించారు. ఒక్క పక్క ఆకలి, మరోపక్క ఇంటి అద్దె, పిల్లలు స్కూల్స్ ఫీజులతో కార్మికుల కుటుంబాలు రోడ్డు పడ్డాయి అని అన్నారు. అలాగే కొత్తగా అధికారంలో వచ్చిన కూటమి నాయకులు కార్మికులపై వేధింపులు ఆపాలి అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు దృష్టిసారించాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ కార్మికులతో కలిసి ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.

ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ పదవికి దిలీప్ రాజీనామా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందిన నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతులు పెట్టుబడుల (పోర్టులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఈ పదవి ద్వారా గౌరవించిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి ఒక్కరి శ్రేయస్సును కోరుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. ఇదివరకు ఎన్నడూ ఆలోచించని రీతిలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తమ నాయకుడు ఎప్పటికీ జగన్మోహన్ రెడ్డినని ఆయన నాయకత్వంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వ పునఃస్థాపన కచ్చితంగా ఉండబోతుందని తెలిపారు.

అన్నదాతలకు సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి

విశాలాంధ్ర - చోడవరం: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీపై ఇవ్వాలి అని ఏ.పి. రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు.

దీనిపై రెడ్డిపల్లి శనివారం మీడియాతో మాట్లాడుతూ 90% సబ్సిడీపై విత్తనాలు, పురుగు మందులు, వ్యవసాయ యంత్రాలు స్థానిక ఆర్బీకే సెంటర్లో ఇవ్వాలని కోరారు. 2024 ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న సం దర్భంలో కొత్తగా కొలువు దేరిన టీడీపీ కూటమి ప్రభుత్వం రైతా ంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని విన్నవించారు. విత్తనాలు, పురుగు మందులు నకిలీలపై అధికారులు దృష్టి సారించాల న్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మకాల్లో నకిలీలకు, అధిక ధరలకు పాల్పడే ప్రైవేట్ ఎరువులు దుకాణాలపై వ్యవసాయాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. నకిలీలతో రైతాంగం నష్టపోతారని, ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు ఎరువులు అమ్మకాలకు ముందుగానే ప్రైవేట్ ఎరువులు, పురుగు మందులు దుకాణాలపై వ్యవసాయ అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి, నకిలీలు లేవని ధ్రువ పరచాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతాంగానికి సబ్సిడీ ధరలతో అమ్మకాలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజును కలిసిన మీసేవ ఆపరేటర్లు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం టి.డి.పి. కూటమి ఎమ్మెల్యే

కె.ఎస్.ఎన్.ఎస్.రాజును నియోజకవర్గ మీ సేవ ఆపరేటర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలసి అభినందనలు తెలియ జేశారు. అనంతరం మీసేవ ఆపరేటర్లు గత ఐదేళ్లుగా పడిన ఇబ్బందులను ఎమ్మెల్యేకు విన్నవించారు. వారితో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మీసేవ ఆపరేటర్ల కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన మాటని నెరవేర్చేలా చూస్తానన్నారు. మీ సేవ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట, చోడవరం మండలాలకు చెందిన మీసేవ ఆపరేటర్లు ఎంవి హెచ్ ప్రసాద్, అనంతపల్లి శ్రీను, బైన భవాని శంకర్, అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈనాడు పత్రిక ద్వారా సమాజంలో అనేక సమస్యలను

ప్రభుత్వాల దృష్టికి కథనాల ద్వారా తీసుకొని వచ్చి పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప అక్షర యోధుడు రామోజీరావు మృతి సమాజానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రామోజీరావు మృతికి సీపీఐ సంతాపాన్ని, వారికి కుటుంబానికి సానుభూతి తెలుపుతుందన్నారు. ప్రభుత్వాలు అహంకారంతో వ్యవహరించి, ప్రతిపక్షాల బలంగా లేనప్పుడు ఈనాడు పత్రిక ద్వారా గొప్ప ప్రతిపక్ష పాత్ర పోషించిన గొప్ప మేధావి మరణం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తీవ్ర నష్టం అన్నారు. ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషణ్ రామోజీరావుకు అనకాపల్లి అఖిలపక్ష నేతలు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రామోజీరావు చిత్రపటానికి అనకాపల్లి అఖిలపక్ష నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్చార్జి కొణతాల హరినాథ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు పాల్గొని మాట్లాడుతూ.రామోజీరావు ఈనాడు సంస్థల అధినేతగా వేలాది మందికి జీవనోపాధి కల్పించడమే కాకుండా మార్గదర్శి ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక పరిస్థితిని కల్పించారని కొనియాడారు. చలనచిత్ర రంగంలో కూడా తనదైన శైలిని ప్రదర్శిస్తూ సామాజిక స్పృహన్న చిత్రాలను నిర్మించారని కొనియాడారు. ఆయన సేవలకు గాను ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించడం జరిగిందని అన్నారు. ఆయన రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ సూది కొండ మాణిక్యాలరావు, కాంగ్రెస్ పార్టీ నేత కట్టమూరి నూక అప్పారావు, సిపిఎం నేత బూగిడి నూక అప్పారావు, జనసేన నేత వలివి రెడ్డి వాసు, ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, న్యాయవాదుల సంఘం నేత శేఖర్ మంత్రి సాయి లక్ష్మణరావు, ప్రజా సంఘాల నేతలు కోన లక్ష్మణ్, రేబాక మధు, మత్తుర్తి సూరిబాబు తదితరులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అన్నవరం పాదయాత్రలో పెదిరెడ్డి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థి, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత గెలుపొందాలని టీడీపీ పాయకరావుపేట పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను అన్నవరం, సత్యనారాయణ స్వామి సన్నిధికి పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నారు. ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత అఖండ మెజారిటీతో గెలుపొందడంతో పెదిరెడ్డి శ్రీను తన మొక్కును తీర్చుకున్నారు. పాయకరావుపేట నుంచి అన్నవరానికి పాదయాత్ర చేశారు. పెదిరెడ్డి శ్రీను చేపట్టిన పాదయాత్రకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, బొంది కాశీ విశ్వనాథ్, వల్లా విలియం కేరి, లెక్కల గోవింద్, గుల్ల నాగరాజు, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, మలిపెద్ది వెంకట రమణ, ముంజులూరి దుర్గాప్రసాద్, తణుకు శివాజీ, సలికే రమణ, కట్ట శ్రీను, దంతులూరు నాగు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, పెదిరెడ్డి నాని, బంగారు లక్ష్మణరావు, వీరబాబు, దేవవరపు గోవిందు, కోన కొండబాబు, కాంద్రేకుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బండారుకు కూటమి శ్రేణులు అభినందన

విశాలాంధ్ర - పరవాడ: మాడుగుల నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన బండారు సత్యనారాయణ మూర్తిని పరవాడ కూటమి నాయకులు, కార్యకర్తలు శనివారం

మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బొకేలు అందజేసి బండారుకు అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో సతరించారు. వెన్నెలపాలెం బండారు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, చుక్క నాగు, టీడీపీ నాయకులు పైలచిన అక్కునాయుడు, పైలా కృష్ణ, పైలా అప్పి, మణికంఠ, గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజుకు సన్మానం

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం కూటమి ఎమ్మెల్యేగా ఎన్నికైన కె.ఎస్.ఎన్.ఎస్ రాజును చోడవరం వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ సభ్యులు శనివారం పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు మాట్లా డుతూ చోడవరంలో వ్యాపార, జీవనోపాధి కల్పించేందుకు, పరిశ్ర మలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో వ్యాపారాలు సజావుగా చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. రహదారి విస్తరణ ఎవరికి ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి జాజుల జగ్గారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్, దేవానంద్, చినబాబు, ఆర్.కన్నం నాయుడు, పైడారావు, జి.అప్పారావు, జి.నాగేశ్వరరావు, సుధీర్, బ్రహ్మాజీ, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రాత రాజశేఖర్, టి.వి.రమణ, పి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం కోసం జగన్ మాట్లాడడం విడ్డూరం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జగన్ రెడ్డి శాంతిభద్రతల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, అతనికి ఆ నైతిక హక్కు లేదని అతని మాటలు దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. టీడీపీ శ్రేణులపై రాష్ట్రంలో 5 సంవత్సరాల పాలనలో అరాచకాలు, విధ్వంసాలు, కక్ష సాధింపులు, టీడీపీ శ్రేణులపై తెగబడి, ఆస్తులు నష్టపరిచారన్నారు. హత్యలు చేశారని, ఊర్లకు ఊర్లు బహిష్కరించారని, ఇంతటి విధ్వంసాన్ని చేసిన మీరు ఒక్క రోజులోనే రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని అబూత కల్పన మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. కొన్ని వేల మంది హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలు ప్రజల జీవితాలతో చెలగాటమాడి వారి జీవన ప్రమాణాలు దెబ్బతీసి, వారి జీవితాలతో ఆటలాడారని, ఇప్పటికీ అతని పెత్తందారీ విధానంలో మార్పు రాలేదని, అందుకు నిదర్శనం తాడేపల్లి ప్యాలెస్‌లో

గెలిచిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమాన పరిచారని అతను అహంభావం స్పష్టంగా చూపించారని నాగ జగదీష్ అన్నారు. అరాచకమే జీవితముగా బతుకుతున్న జగన్ రెడ్డి వారికి పోలీసులు అంటే భయం లేదని, కోర్టులు మొట్టికాయలు వేసిన సిబిఐ 11 కేసుల్లో ఈడి 6 కేసుల్లో గత పది సంవత్సరాలుగా 3086 వాయిదాలు కోరిన నేరస్థుడు దేశంలో మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడని, ఇతను అరాచకాలు భరించలేక పంగ నామాలు 11 సంఖ్యను ప్రజలు పరిమితం చేశారని అయినా ఇతనులో సత్ప్రవర్తన రాలేదని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు.

ఈవీఎంలలో ఎన్నికల్లో ఏదో జరిగిందని వైసీపీ శ్రేణులకు ఇంకా నమ్మించడానికి చూస్తున్నాడని, తన విధానాల వల్ల, ఒంటెద్దు పోకడ వల్ల, నియంతృత్వ దోరణ వల్ల, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేయడం వల్ల అన్ని వర్గాలకి అన్యాయం చేశామని, అందుకే ప్రజలు తీర్పు ఇచ్చారని గ్రహించ కుండా, అది చెప్పకుండా మసి పూసి మారేడు కాయ చేయడం జగన్ రెడ్డి లోనే చూస్తున్నామని, ఇంత జరిగిన పశ్చాత్తాపం లేకుండా, వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టడం జగన్ రెడ్డిలో ఉన్న అరాచక మనస్తత్వానికి నిదర్శనంగా కనబడుతుందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు.

రామోజీరావు మరణం బాధాకరం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తెలుగు భాషను తెలుగు జాతిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు భాష ఉన్నతిని కాపాడారని కొనియాడారు. పత్రిక రంగ విలువలను ఆయన కాపాడటమే కాకుండా ప్రత్యేక స్థానాన్ని రామోజీరావు సంపాదించుకున్నారని చెప్పారు. ఆయన గొప్ప మానవతా వాదని అన్నారు దేశంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సొంతం చేసుకున్న కొంతమంది ప్రముఖులలో ఆయన మొదటి స్థానంలో ఉంటారని అన్నారు. ఈనాడు సంస్థతో పాటు శ్రీ సిటీ రామోజీ ఫిలిం సిటీ వంటి ఎన్నో సంస్థలు నెలకొల్పి ఎందరికో ఉపాధి కల్పించి వాటిని దేశం లోని అగ్రగామి సంస్థలుగా తీర్చిదిద్దారిని చెప్పారు. నైతిక విలువలకు కట్టుబడ్డ వ్యక్తి అన్నారు. ఏనాడు దిగజారి వ్యవహరించలేదని తన స్థానాన్ని చరిత్రపుటల్లో సుస్థిరం చేసుకున్నారని కొనియాడారు ఆయన జీవితం తేరిచిన పుస్తకం అన్నారు. చరిత్ర ఉన్నంతవరకు ఆయనకు ఒక పేజీ ఉంటుందన్నారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖపట్నంలో మొదలుపెట్టిన పత్రిక రంగాన్ని అంచలంచెలుగా వ్యాపింప చేశారన్నారు. ఎలక్ట్రానిక్ రంగంలో ఈటీవీని స్థాపించి దేశంలో అనేక భాషలలో విస్తరించారని తెలిపారు. రామోజీ ఫిలిం సిటీని నిర్మించి హాలీవుడ్‌ను తలదన్నే రీతిలో నిర్వహించారని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రస్తానానికి నాంది పలికారుని తెలిపారు. ఆయనకు ఆయువుపట్టుగా అన్ని రంగాల్లో చేదోడు వాదోడుగా నిలిచారని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో విప్లవ రాజకీయ ప్రస్తానానికి రామోజీరావు నాంది పలికారు అని చెప్పారు. తెర వెనక మహా మనిషి అని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర విస్మరించలేనిది అన్నారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి ఎదిగిన ఆయన నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి కాకుండా దేశానికి తీరని లోటుని వారి కుటుంబానికి అభిమానులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని రామకృష్ణ తెలియజేశారు. భారతీయ మీడియాలో విప్లవాత్మక మార్పు తెచ్చిన దార్శనికుడు అక్షర యోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు ఎంపీ సీఎం రమేష్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక కోలు కొంటారని భావించానని, కానీ రామోజీ రావు ఇక లేరనే వార్త తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనమే అని అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారని, ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారన్నారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాకుండా ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియచేసిందన్నారు. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారని. పత్రికాదిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాదించారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను వేదికగా చేశారని, మీడియా మొఘల్ రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారని, తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారన్నారు. అక్షర యోధుడు రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోందన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకో వాలన్నారు. రామోజీరావు కుటుంబానికి వారి స్నేహితులుకు అసంఖ్యాక అభిమానులకు నా తరపున, భాజపా పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామోజీరావు మృతి సినీ, పాత్రికేయ రంగాలకు తీరని లోటు అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు అన్నారు. పట్టణంలోని స్థానిక ఎన్టీర్ సర్కిల్ వద్ద స్వర్గస్తులైన పెద్దలు ఈనాడు అధినేత రామోజి రావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రింగ్ రోడ్డులోని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కార్యాలయంలో జరిగిన సంతాప కార్యక్రమంలో వారు పాల్గోని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

యస్.రాయవరం : ఈనాడు గ్రూపు అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరంలోటని సీనియర్ జర్నలిస్ట్ పాయకరావుపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎన్ వి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రగడ నాగ రమేష్, సీనియర్ జర్నలిస్ట్ బీవీ సత్యనారాయణలు అన్నారు. ఈనాడు గ్రూప్ సమస్థ అధినేత రామోజీరావు తెలుగు పత్రిక రంగంలో అనేక మార్పులను తీసుకురావడంతోపాటు పత్రిక విలువను మరింత పెంచే విధంగా కృషి చేసిన ఘనత అయిందని అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

పత్రికా రంగ దిగ్గజం రామోజీరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పత్రికారంగ దిగ్గజం, జర్నలిజంలో ఒక ట్రెండ్ సెట్ చేసి నూతన ఒరవడులతో నిత్య నూతనంగా మీడియా రంగంలో వెలుగొందిన రామోజీరావు పారిశ్రామికవేత్తగా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించిన వ్యక్తి మరణించారని బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అన్నారు. వాస్తవాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకువెళ్లాలో ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదని, చీకటి మాటున దాగి ఉన్న అనేక విషయాలను చాకచక్యంగా వెలికితీసి ప్రజలకు తెలిసేందుకు అహర్నిశలు కృషి చేసారని అన్నారు. ఆంధ్రులకు తెల్లవారితే ఒక చేతిలో కాఫీ, మరొక చేతిలో ఈనాడు పత్రిక పట్టుకునేంతగా, పత్రిక లేకపోతే తెల్లవారేది కాదన్నట్లు అలవాటుగా మారిపోయిందని అన్నారు. ఒకవైపు వత్రికారంగం మరొకవైపు చలనచిత్ర రంగం, ప్రియా పచ్చళ్ళు వంటి వ్యాపార సంస్థల అభివృద్ధికి కృషి చేసారని, మొక్కలు కూడా మొలవని ప్రాంతంలో రామోజీ ఫిలిం సిటీని స్థాపించి సంయుక్త ఆంధ్రప్రదేశ్ కు ఎనలేని ఖ్యాతిని గడించిన రామోజీరావు గారి మృతికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

పద్మనాభం: ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ అక్షర ఆశా కిరణం,వార్తా రంగ దిగ్గజం, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని భారతదేశం లోనే కాకుండా ప్రపంచ నలుమూలలకు అటు మీడియా రంగంలోను,ఇటు సినీ రంగంలోను వ్యాపింప చేసిన ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణ వార్త శోక సముద్రంలో ముంచింది అని,ఆ మహనీయునికి పద్మనాభం జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. రామోజీరావు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని , పత్రిక భాష స్థానంలో సామాన్యుడికి

అర్థమయ్యే వాడుక భాషలో వార్తలను అందించి అందరికీ చేరువయ్యారని సీనియర్ జర్నలిస్టులు తెలిపారు. .కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కె సూర్యనారాయణ, టీ నారాయణమూర్తి ,ఆర్ రాజు, డి రామునాయుడు ,కె త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ విజయంతో జనసైనికులు పాదయాత్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట: పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని మొక్కుకున్న మండలంలోని పి.ఎల్.పురం గ్రామానికి చెందిన జనసైనికులు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆశీస్సులతో అన్నవరం సత్యదేవుని సన్నిధికి పాదయాత్ర నిర్వహించారు.